# 11రోజుల సాయి కోటి దీక్షల నియమములు

ఈ 11 రోజుల సాయికోటి దీక్షలు శ్రీ షిరిడి సాయిబాబా సేవాశ్రమముల యొక్క పుణ్యక్షేత్రములలో నూరు అడుగుల సాయికోటి మహస్థూపములు మరియు ప్రత్యేక సాయి మందిరముల వార్షికోత్సవముల సందర్భముగా క్యాలెండర్ లో సూచించిన తేదీలలో తీసుకొనవలెను. దీక్షతీసుకొనువారు మీఇంటిలోనే బాబావారి ఫోటో ఎదురుగా కూర్చుని మీ ఇంటిలోని వారితో ఉదయము 6-00 గంటలకు మీ కుడి చేతికి పసుపు రంగు దారమును కట్టించుకొనుట ద్వారా దీక్ష ప్రారంభించవలెను. ఈ దీక్ష తీసుకొనువారు ప్రత్యేకమైన బట్టలు ధరించవలసిన అవసరం లేదు. ఈ క్రింది నియమములలో మొదటినియమము దీక్ష తీసుకొనువారందరూ తప్పనిసరిగా పాటించవలెను. మిగిలిన నియమములలో ఏవైనామూడు నియమాలు అనగా మొదటి నియమముతో కలిపి మొత్తము నాలుగు నియమములు తప్పకపాటించవలెను. స్త్రీలు ఇబ్బందికరమైన రోజులలో కూడా దీక్ష చేయవచ్చును. దీక్ష విరమించు వారు అశ్రమపుణ్యక్షేత్రములలో జరుగు వార్షికోత్సవ కార్యక్రమములకు రాగలిగినచో విరమణఎప్పుడు చేయవలెనో కార్యక్రమ ప్రదేశములో తెలుపబడును. రాలేనివారు దీక్ష ప్రారంభించిన రోజు నుండి 12వ రోజు ఉదయము 6-00 గంటల తరువాత బాబా వారి పటం ఎదురుగా కూర్చుని మీఇంటిలోని వారితోనే దీక్షా దారమును తొలగించుట ద్వారా దీక్ష విరమించవచ్చును దీక్షా దారమును దగ్గరలో ఉన్న బాబావారి ధునిలో వేయవచ్చును. లేదా నది, కాలువలలో వదుల వచ్చును. లేనిచో మీ పూజామందిరంలో బాబావారి వద్ద ఉంచవచ్చును.

## దీక్ష నియమములు :

1. **శ్రీసాయి** నామమును ప్రతి రోజు కనీసం ఒక కార్డు మీద వ్రాసి ఆ కార్డును అదే రోజు ఈ క్రింది కందివలస అడ్రసునకు మాత్రమే పోస్టు చేయాలి. ఒకేరోజులో ఎక్కువ కార్డులు వ్రాసినవారు అదే రోజున అన్ని కార్డులు పోస్టుచేయాలి. (ఈ నియమము అందరు తప్పక పాటించవలెను).
2. శ్రీ షిరిడి సాయిబాబా వారి మన జీవిత చరిత్ర కనీసం ఒక సప్తాహం (ఏడు రోజులలో మొత్తం పుస్తకం చదువుట) పారాయణచేయాలి.
3. ప్రతి రోజు ఉదయం స్నానం చేసి శ్రీ షిరిడి సాయిబాబా వారి పటము ఎదురుగా మీ ఇంట్లో దీపం వెలిగించి అగరువత్తి వెలిగించి ప్రార్థన చేసుకోవాలి.
4. వివాహం అయిన మధ్య వయస్కులు బ్రహ్మ చర్యమును పాటించాలి.
5. ప్రతి రోజు ఉదయం సాయంత్రం రెండు సార్లు మీ యింట్లో బాబావారి పటం ఎదురుగా కుర్చుని బాబావారి రూపాన్ని కళ్ళు మూసుకుని మీ మనసులో 5 నిమిషాలు చూసుకోవాలి.
6. మాంసాహారములను గుడ్డుతో సహ తినకుండా వుండాలి.
7. శ్రీ షిరిడి సాయిబాబా వారి భోధనలను ప్రతి రోజు ఒక దానిని గుర్తుంచుకొని దానిని మీ జీవితంలో అచరిస్తున్నారా? అని మీరు అత్మ విమర్శ చేసుకోవాలి.
8. మీ స్నేహితులకు బంధువులకు శ్రీ షిరిడి సాయి బోధలు, లీలలు కనీసం 3 రోజులైనా మీరు వివరించాలి (సతంగము).

## ముఖ్య గమనికలు :

ఎ. దీక్ష ప్రారంభించేరోజునే మీరు దీక్ష ప్రారంభిస్తునట్లు తెల్పుతూ, మీ పూర్తి అడ్రసు తో ఈ క్రింధి కందివలస అడ్రసుకు మాత్రమే తెలియ చేయాలి.

బి. ఇలా ఈ దీక్ష తీసుకొనుట మంచిది అని మీకు అనిపిస్తే దీక్ష వివరములు గల ఈ పేపరును మీకు కావలసినన్ని జిరాక్సు కాపీలు తీయించి మీ బంధుమిత్రులకు తెలిసిన ఇతర సాయి భక్తులందరికి పంచి అందరిని ఈ దీక్షలో పాల్గొనేట్లుగా చేయాలి.

సి. తెలుగు రాని మీ బంధు మిత్రులకు హిందీ, ఇంగ్లీషు లేక వారికి కావలసిన ఏ యితర భాషలోనైనా మీరు వ్రాయించి ఇచ్చే ప్రయత్నం చేయండి.

డి. ఈ సాయికోటి దీక్షలో పాల్గొను సాయి భక్తులందరికి భగవాన్ శ్రీ షిరిడీ సాయిబాబా వారి అనుగ్రహం ఆశీర్వాదములు లభించును.

శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆశీర్వాదములతో, సదా శ్రీ షిరిడి సాయి సేవలో......................


**పూజ్యగురుదేవులు శ్రీఅమ్ముల సాంబశివరావు గారు**

**అమ్ముల సాయి విద్యాపీఠ్**

సాయినగర్, కందివలస-535204, పూసపాటిరేగ మండలం,